RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 393 | 04 గురువారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం.. 21 మంది సజీవ దహనం



ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 21 మంది సజీవ దహనమయ్యారు. అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి. 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు 40 మందిని కాపాడారు. మాలవీయనగర్‌లోని లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఉదయం 9 గంటల సమయంలో మంటలు చెలరేగుతున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు షార్ట్ సర్క్యూటే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం రూ.50 వేలు అందజేస్తామన్నారు.

## తెలంగాణ నాలుగు కోట్ల మంది జాగీర్ : కేటీఆర్

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్
తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరని వ్యాఖ్య
పవన్ ఎక్కడైనా పోటీ చేసుకోవచ్చన్న కేటీఆర్
కానీ, సెక్రటేరియట్‌లో పెత్తనం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు.



తెలంగాణ ఇక్కడున్న నాలుగు కోట్ల మంది భూమి పుత్రుల జాగీరని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అయితే, ఇక్కడికి ఎవరైనా రావొచ్చని స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు వస్తే అడ్డుకుంటామని ఎవరూ చెప్పలేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఆవిర్భావం రోజు హైదరాబాద్‌లో సభ పెడతానంటే ఎలా? అని ప్రశ్నించారు. "తెలంగాణ మీ అయ్య జాగీరా?" అంటూ మంగళవారం పవన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదం అన్న పవన్ వ్యాఖ్యలను కేటీఆర్ తప్పుబట్టారు. మద్రాస్ నుంచి వేర్పాటు కోసం ఆత్మబలిదానం చేసిన పొట్టి శ్రీరాములుది కూడా ప్రాంతీయవాదమేనా అని ప్రశ్నించారు. తెలంగాణకు వస్తున్న అనేక పరిశ్రమలను ప్రధాని మోదీ తన స్వరాష్ట్రం గుజరాత్‌కు తరలించుకుపోతున్నారని కేటీఆర్ ఈ సందర్భంగా ఆరోపించారు. "జాతీయవాదం ముసుగులో మోదీ చేస్తున్న ఆర్థిక ప్రాంతీయవాదాన్ని ఏమంటారు?" అని ప్రశ్నించారు. దేశంలో ఎవరైనా ఎక్కడైనా పార్టీ పెట్టుకోవచ్చని కేటీఆర్ అన్నారు. అలాగే ఎక్కడైనా పోటీ చేసే హక్కు ఉందని తెలిపారు. జనసేన కొత్తగా పోటీ చేసేదేముందని.. 2018, 2023లో జనసేన తెలంగాణలో పోటీ చేయలేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదన్న పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. అదే వ్యక్తి మళ్లీ తెలంగాణకు వ్యతిరేకం కాదంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు 'ఓజీ' కేసీఆర్ అని.. ఇంకెవ్వరూ అవసరం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని కేటీఆర్ అన్నారు. సోదరుడిగా ఇంటికొస్తే బిర్యానీ పెడతామని వ్యాఖ్యానించారు. సినీ నటుడిగా, కళాకారుడిగా అభిమానిస్తాం. కానీ, సెక్రటేరియట్‌లోకి వచ్చి పెత్తనం చేస్తామంటే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఇరాన్ అధినేత మొజ్తబాతో భేటీకి సిద్ధం

### : డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీతో భేటీ అయ్యేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సంకేతాలిచ్చారు. పరిస్థితులు అనుకూలిస్తే ఏదో ఒక సమయంలో ఆయన్ను కలవాలనుకుంటున్నానని ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. గత ఫిబ్రవరిలో అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో అప్పటి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. తండ్రి మరణానంతరం మొజ్తబా సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటికీ, అప్పటి నుంచి ఆయన బహిరంగంగా కనిపించలేదు. ఆయన ఆరోగ్యం, పాలనా సామర్థ్యంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దాడుల్లో తీవ్రంగా గాయపడినట్టు వార్తలు వచ్చాయి. అయితే, మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, మధ్యవర్తుల ద్వారా, రాతపూర్వకంగా పరిపాలనలో పాల్గొంటున్నారని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మంగళవారం తెలిపారు. ఈ విషయాన్ని ట్రంప్ కూడా ధృవీకరించారు. పాలనాపరమైన నిర్ణయాలకు మొజ్తబా ఆమోదం తెలుపుతున్నారని ఆయన అన్నారు. ఇరు పక్షాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

## తెలంగాణకు వర్ష సూచన..

### 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు 'ఆరెంజ్' అలర్ట్ ప్రకటించారు. ఈ భారీ వర్షాలతో పాటు బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరోవైపు, దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రేపటిలోగా కేరళ, తమిళనాడు తీరాలను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి నుంచే పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. రాబోయే రెండు రోజులు మరిన్ని భారీ వర్షాల సూచన ఉన్నందున, ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.


## తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది...

### కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది: పవన్




తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే బలమైన ఐక్యతా భావన ఉందని, దాన్ని చూస్తే తనకు ముచ్చట వేస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి ఉమ్మడి భావన కొరవడిందని, ఇక్కడ ఐక్యతకు బదులుగా ఉప ప్రాంతీయతలు, కులాల ప్రాబల్యం ఎక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన పవన్, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఉన్న ప్రాంతీయ అస్తిత్వంపై ఆసక్తికర విశ్లేషణ చేశారు. "తెలంగాణ ప్రజలను చూస్తే ఎందుకు ముచ్చటేస్తుందంటే, వారిలో తెలంగాణ అనే భావన ఉంటుంది. తమిళులకు వారి భాషా, ప్రాంతంపై అభిమానం ఉంటుంది. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రా' అనే ఉమ్మడి భావన కొరవడింది. ఇక్కడ సబ్–రీజనలిజం, కులతత్వమే ఎక్కువ" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను 'జై ఆంధ్ర' అని నినాదం ఇచ్చింది కూడా అందుకేనని పవన్ స్పష్టం చేశారు. కనీసం 'మేమంతా ఆంధ్ర' అనే ఒక ఉమ్మడి గుర్తింపు రాష్ట్ర శ్రేయస్సు కోసం అవసరమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తన సూచనను ఉన్మాద స్థాయికి తీసుకెళ్లమని కాకుండా, రాష్ట్రం కోసం కనీస ఐక్యతను పెంపొందించుకోవాలనే ఉద్దేశంతోనే ఆ మాట చెప్పానని వివరించారు. ఈ రకమైన ఉప ప్రాంతీయతలతో రాష్ట్రం ఇప్పటికే అన్ని రకాలుగా విడిపోయిందని, ఇకనైనా కలపడానికే ప్రయత్నించాలని ఆయన అన్నారు.

## సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ



తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు..

## జూన్ 5 నుంచి కొత్త రేట్లు!




తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు మరింత భారం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలను జూన్ 5వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రకటించారు. వాస్తవ మార్కెట్ పరిస్థితులకు, ప్రభుత్వ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సవరణ కోసం ప్రభుత్వం శాస్త్రీయమైన, పారదర్శకమైన విధానాన్ని అనుసరించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్షేత్రస్థాయి అధ్యయనాలు, రిజిస్ట్రేషన్ల డేటా విశ్లేషణ, నిపుణుల కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పారిశ్రామిక వృద్ధి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని కొత్త విలువలను నిర్ధారించారు. కొత్త విధానం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లలోని అన్ని అంతస్తులకు ఒకే రకమైన విలువను వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అధిక విలువలు ఉన్నచోట్ల ఎలాంటి పెంపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహా కీలక ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస ధరలను నిర్ణయించారు. ఈ సవరణ ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఇది ఆస్తి కొనుగోలుదారులపై, పెట్టుబడిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ప్రజలపై అనవసర భారం పడకుండా హేతుబద్ధంగానే ఈ మార్పులు చేశామని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# గ్రామ,వార్డుల సభలను సమర్థవంతంగా నిర్వహించాలి

## --- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్,జూన్03(హైద్రాబాద్ ఎస్టేట్): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో గ్రామ,వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయం నుండి రెవెన్యూ,పోలీస్,పంచాయతీ రాజ్,వ్యవసాయ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో అన్ని గ్రామపంచాయతీలు,

మున్సిపాలిటీలలోని వార్డులలో నిర్వహించనున్న సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలని సూచించారు.రహదారుల చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటాలని తెలిపారు. మురుగుకాల్వలు పరిశుభ్రం చేయుట,పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు రోడ్లపైకి వెళ్లకుండా కమ్యూనిటి, వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు,ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. గ్రామసభలలో మహిళల రక్షణ,బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రానున్న వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, భారీ అకాల వర్షాల వల్ల వాగులు వంకలు పొంగితే తీసుకోవాల్సిన రక్షణ చర్యలు ప్రజలను తరలించేందుకు అవగహన కల్పించాలని తెలిపారు.వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని,రాష్ట్ర,కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను,రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.ఎన్ లినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంటల అవశేషాలు కాల్చొద్దని దాని వల్ల భూమిలో ఉన్న పోషకాలు చనిపోతాయని కలియదున్నడం వల్ల భూమికి బలం పెరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు మండల,డివిజన్ స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్ట రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గ్రామ,వార్డు సభలలో పోలీస్ అధికారులు పాల్గొనాలని

ప్రకృతి వైపరీత్యాలు,వర్షాలు, పిడుగుల వల్ల తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తేదీన జరుగనున్న ప్రతి గ్రామసభలో అరైవ్ ఎలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రహదారి సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 12వ తేదీన డ్రగ్స్ మహమ్మారిపై జరుగనున్న సభలలో ప్రజలకు అవగహన కల్పించాలని సూచించారు.నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే పిడి యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు.సీజన్ కు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈసమావేశంలో జిల్లా, విద్యుత్,విద్య,ప్రణాళిక, తదితర శాఖల అధికారులతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వండి

## అక్రెడిటేషన్ తో సంబంధం లేకుండా ఇవ్వాలి

## ముఖ్యమంత్రికి జీహెచ్ జే సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 03:
సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ ప్రకారం అన్ని కేటగిరీల్లోని జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం లేదా సభ్యులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది.అక్రెడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలని, జర్నలిస్టుల్లో వివక్ష చూపొద్దని సమావేశం కోరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న అన్ని కేటగిరీల జర్నలిస్టులకు 200 చ. గ స్థలాన్ని ఫ్యూచర్ సిటీలో కేటాయించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సొసైటీలో సభ్యత్వం తీసుకున్న 1350 మంది గ్రేటర్ జర్నలిస్టులు 18 ఏళ్ళుగా ఇంటి జాగల కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, కనీసం ఈ ప్రభుత్వం అయినా ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇప్పటికే ఎంతోమంది జర్నలిస్టులు స్థలం పొందకుండానే చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని, మొన్న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ఎటువంటి నిర్ణయం లేదని, నిన్న జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ళస్థలాల మాటే లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును పక్కన పెట్టి ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.


మద్దతు ప్రకటించిన కోదండరాం

సొసైటీ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అనివార్యకారణాల వల్ల హాజరుకాలేకపోయారు.

దీంతో ఆయన ఫోన్ ద్వారా తన సందేశాన్ని సమావేశానికి వినిపించారు. గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి తన మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రితో మాట్లాడి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమావేశానికి రావాల్సిన రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్ కూడా అత్యవసర పని వల్ల రాలేకపోయారు. ఆయన కూడా సొసైటీ సమావేశానికి మద్దతు తెలియజేశారు. అంతకు ముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నైశిదం సత్యనారాయణ మూర్తి, తెలంగాణ జనసమితి గ్రేటర్ బీసీ సెల్ అధ్యక్షుడు జశ్వంత్,సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సైకిల్ దినోత్సవ శుభాకాంక్షలు

## - సైకిల్ ప్రయాణమే ఆరోగ్యానికి బాట.. పచ్చని భవిష్యత్తుకు తోడ్పాటు: డా శ్రీధరాల రాము.



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 3:-
ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్న డా. శ్రీధరాల రాము ప్రజలకు సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధితో పంచుకున్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రోజువారీ జీవితంలో సైకిల్ వినియోగాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

విద్యార్థులు, యువతకు స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో తాను అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్న కళాశాలకు ప్రతిరోజూ ద్విచక్ర వాహనాల బదులు సైకిల్ ద్వారానే చేరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇది వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. నిరంతర సైక్లింగ్ వల్ల శరీర సామర్థ్యం పెరగడంతో పాటు గుండె, రక్త ప్రసరణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని వివరించారు. అలాగే పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల వినియోగం తగ్గి వాయు కాలుష్యం నియంత్రణకు కూడా ఇది దోహదపడుతుందని చెప్పారు. ప్రతి కుటుంబం వారానికి కనీసం కొన్ని రోజులు అయినా సైకిల్‌ను ఉపయోగించే అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతమైన ప్రజలు, పరిశుభ్రమైన పరిసరాలు, కాలుష్య రహిత వాతావరణం సాధ్యమవుతుందని డా. శ్రీధరాల రాము అభిప్రాయపడ్డారు. ప్రజలందరూ సైక్లింగ్‌ను జీవన విధానంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన, పర్యావరణహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

## మెదక్ పట్టణ మొబైల్ షాపు అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీకాంత్



మెదక్,జూన్03(హైద్రాబాద్ ఎస్టేట్): మెదక్ పట్టణ మొబైల్ షాపు అసోసియేషన్ ఎన్నికలు బుధవారం రోజు మెదక్ పట్టణంలో నిర్వహించారు.ఈసందర్భంగా నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పెండేకర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సారా రాజేష్ పాల్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని మొబైల్ షాపుల యాజమానులు పాల్గొన్నారు.

## ఎంపి ఈటల రాజేందర్ పై అసత్య ఆరోపణలు తగవు : బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్



మెదక్,జూన్03(హైద్రాబాద్ ఎస్టేట్): మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ రాజకీయంగా ఎదుగుదలను చూసి కొందరు ఆయనపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మెదక్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ఆరోపించారు. బుధవారం రోజు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకుడి ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఇటువంటి ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. అయితే,ఈఆరోపణలపై విమర్శకుల వైపు నుంచి భిన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయన్నారు. రాజకీయ నాయకులపై వచ్చే ఆరోపణలు,విమర్శలు వాస్తవాల ఆధారంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారనీ ఆయన అభిప్రాయ పడ్డారు.ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినప్పటికీ, నిరాధార ఆరోపణలు లేదా వ్యక్తిగత దూషణలు రాజకీయ సంస్కృతికి మంచివి కావని ఆయన హితవు పలికారు. నిజానిజాలతో ప్రజల ముందుకు రావాలని రాజకీయ చర్చలు వాస్తవాల ఆధారంగా సాగాలని ఆయన సూచించారు.ఇప్పటికైనా ప్రతి పక్షాలు విమర్శలు మాను కోవాలని తెలిపారు.

## "పర్యావరణ పరిరక్షణ దినోత్సవం" పోస్టర్ ఆవిష్కరణ




హైదరాబాద్, జూన్ 03: ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా నవభారత్ నిర్మాణ్ సంఘ్ - అధ్యక్షులు అడ్వకేట్ సురేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "పర్యావరణ పరిరక్షణ దినోత్సవం" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ప్రముఖ సామాజిక సేవకుడు అమూర్త్ కుమార్ జైన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూన్ 6వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రవీంద్రభారతి, హైదరాబాద్‌లో పర్యావరణ అవగాహన సదస్సు, కవి సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజలకు సందేశమిస్తూ.. "సైకిల్ చలావో సెహత్ బచావో, పర్యావరణ్ కా రక్షా కరో" "సైకిల్ తొక్కండి ఆరోగ్యాన్ని కాపాడండి, పర్యావరణాన్ని రక్షించండి" అని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్యకర జీవన విధానానికి మద్దతుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, సామాజిక సేవా సంస్థలు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అమూర్త్ కుమార్ జైన్, అడ్వకేట్ సురేపల్లి రవికుమార్, అశోక్ హీరావత్, లయన్ గోపిశెట్టి ప్రమోద్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా ఏడు పాయల అమ్మవారికి ప్రత్యేక పూజలు





మెదక్,జూన్03(హైద్రాబాద్ ఎస్టేట్): మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా బుధవారం రోజు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠ రెడ్డి తిరుపతి రెడ్డి తెలిపారు.ఆలయ అర్చకులు హరీష్ రావు పేరిట సంకల్ప పూజలు చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిదని కొనియాడారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో టిఆర్ ఎస్వి నాయకులు గంజి నవీన్, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలా గౌడ్,స్థానిక మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
04 గురువారం జూన్ 2026


# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

## : నూతన ఎంపీడీవోకు ఎమ్మెల్యే సూచన



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 3:- రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలానికి నూతనంగా నియమితులైన ఎంపీడీవో వసంతలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డితో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తూ సమర్థవంతమైన పరిపాలన అందించి మంచి అధికారిగా గుర్తింపు పొందాలని నూతన ఎంపీడీవోకు ఆకాంక్షించారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చ జరిపారు. ఈ సమావేశంలో మంచాల వ్యవసాయ సహకార బ్యాంకు డైరెక్టర్లు వింజమూరి రాంరెడ్డి, జెనిగే వెంకటేశ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెమోని మల్లేష్ ముదిరాజ్, పాలకుర్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ: KLR




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి కృష్ణ చారి జూన్ 3


త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ గారు సందర్శిస్తారు. పూర్తి కావొచ్చిన FCDA, స్కిల్ యూనివర్శిటీ భవనాలు పెట్టుబడుల గమ్య స్థానంగా నాల్గో పట్టణం: లక్ష్మారెడ్డి ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రెండు, మూడ్రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి గారు భారత్ ఫ్యూచర్ సిటీని సందర్శిస్తారని చెప్పారు. నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ (ఎఫ్ సీడీఏ), స్కిల్ యూనివర్శిటీ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. హైదరాబాద్ పై ఒత్తిడి తగ్గించి... రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అత్యాధునిక సౌకర్యాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతున్నట్లు KLR తెలిపారు.స్కిల్ యూనివర్శిటీ ద్వారా విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు కిచ్చెన్న.డెవలప్ మెంట్ అథారిటీ ద్వారా పనులు వేగవంతమై... నగర అభివృద్ధి త్వరగా జరుగుతుందన్నారు లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలో ఏర్పాటు అయిన ఫ్యూచర్ సిటీ... గ్లోబల్ సిటీగా గుర్తింపు పొందనుందని KLR సంతోషం వ్యక్తం చేశారు.

# రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్



తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, తమ కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు రాజ్యసభ స్థానాన్ని కేటాయించింది. జూన్ 18న జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించి ఖాళీగా ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు ఇస్తున్నట్లు టీవీకే అధినేత, ముఖ్యమంత్రి విజయ్ బుధవారం ప్రకటించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అన్నాడీఎంకే నేత సి.వి. షణ్ముగం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ స్థానం ఖాళీ అయింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచినా, సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోయింది. దీంతో కాంగ్రెస్, వీసీకే వంటి మిత్రపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. డీఎంకేతో పొత్తును వీడి టీవీకేకు మద్దతు పలికిన కాంగ్రెస్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకే విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ డేటా అనలిటిక్స్ విభాగానికి ఛైర్మన్‌గా ఉన్న ప్రవీణ్ చక్రవర్తి పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం సీఎం విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ కావడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూర్చింది.టీవీకే, దాని మిత్రపక్షాల ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు లాంఛనప్రాయమే కానుంది. అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ కేటాయింపుతో ప్రభుత్వ స్థిరత్వాన్ని కాపాడుకుంటూనే, కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎగువ సభలో ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుంది.

# వచ్చీరావడంతోనే వరాల జల్లు కురిపించిన డీకే శివకుమార్... తొలి ప్రకటన ఇదే!



కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే డీకే శివకుమార్ కీలక నిర్ణయాలతో పాలనలో తనదైన ముద్ర వేశారు. సిద్ధరామయ్య రాజీనామా అనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన, ముఖ్యంగా విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని వరాల జల్లు కురిపించారు. ఇవాళ (జూన్ 3న) బెంగళూరులోని లోక్ భవన్ గ్లాస్ హౌస్‌లో పార్టీ నేతలు, మత పెద్దల సమక్షంలో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ఆయన సీఎంగా ప్రమాణం చేశారు. అధికారంలోకి వస్తూనే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందిస్తామని తొలి కీలక ప్రకటన చేసి విద్యార్థులకు శుభవార్త అందించారు.గతంలో ఉప ముఖ్యమంత్రిగా, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో డీకే శివకుమార్ 'బ్రాండ్ బెంగళూరు' నినాదంతో ముందుకు వెళ్తున్నారు. నగరంలో దీర్ఘకాలంగా ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది గంటల్లోనే ఆయన ప్రకటించిన ప్రధాన హామీలు, పథకాలు ఈ విధంగా ఉన్నాయి:ఉచిత బస్ పాసులు: రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ ఉద్యోగాలు: జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు. సుమారు 50,000 ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీనిపై తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. ప్రైవేట్ ఉపాధి: కర్ణాటక యువతకు ప్రాధాన్యతనిస్తూ నైపుణ్య శిక్షణతో కూడిన ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.యువక సంఘాలు: క్రీడలు, సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10,000 'భారత్ జోడో యువక సంఘాల'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి సంఘానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు.రోడ్ల అభివృద్ధి: గుంతలు, ట్రాఫిక్‌తో సతమతమవుతున్న బెంగళూరులో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి కోసం రూ. 2,000 కోట్లు కేటాయించారు. నిర్మాణాల క్రమబద్ధీకరణ: నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. 2,500 చదరపు అడుగుల లోపు ఉన్న ఆస్తులకు వన్-టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు.బెంగళూరులో సరైన ప్రణాళిక లేకుండా ఇళ్లు నిర్మించారని, ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని శివకుమార్ వివరించారు. మరో రెండేళ్లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఈ హామీలు కొత్త ప్రభుత్వానికి ప్రాధాన్యతలుగా మారనున్నాయి.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### దేశానికి వెన్నెముక మహిళలే.. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### గ్రామీణ మహిళల అభివృద్ధికి మహిళా సమైక్య భవనాలు దోహదం చేస్తాయి

### మహిళలను గౌరవించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ,ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి నా ధ్యేయం

### పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలి





హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ /వరంగల్ ప్రతినిధి : సంగెం మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సమైక్య భవనం లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

బుధవారం సంగెం మండలం మొండ్రాయి గ్రామం కేకే ఫంక్షన్ హాల్ యందు మొండ్రాయి,గొల్లపల్లి, బాలు నాయక్ తండ, ముమ్మిడివరం, వంజరపల్లి మరియు తిమ్మాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల యందు తిమ్మాపురం, గాంధీనగర్, నర్సానగర్, కొత్తగూడెం గ్రామాలలో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం లకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు విరివిరిగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.గ్రామాల్లో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనాలు మహిళల అభివృద్ధికి, సాధికారతకు కేంద్రాలుగా నిలుస్తాయి. స్వయం సహాయక సంఘాల సమావేశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఉపాధి కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.దేశానికి వెన్నెముక మహిళా సోదరీమణులే అని,మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది అన్నారు.ప్రతి మహిళ స్వయం సమృద్ధిగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే సమాజం మరింత శక్తివంతంగా తయారవుతుందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ 5 లక్షల నుండి 10 వరకు పెంచి, బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. మహిళలకు ఉచితబస్ ప్రయాణం, పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, మహిళా శక్తి సూపర్ బజార్లు, వి హబ్ సెంటర్ ,మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా ఆధునిక వసతులతో గ్రామ మహిళా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూ వంటగ్యాస్,సన్న బియ్యం, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జెస్ పెంపు,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ఏకకాల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.

# జూన్ 15 వరకు దోస్త్ మూడో దశ దరఖాస్తులు..

## ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరికలకు అవకాశం




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 3:- రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని కళాశాల అధిపతి ప్రొఫెసర్ ఎస్. రాధిక వెల్లడించారు. దోస్త్ ప్రవేశాల మూడో దశలో భాగంగా విద్యార్థులు జూన్ 15 వరకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశముందని ఆమె తెలిపారు. విద్యార్థులు తమ వెబ్ ఎంపికల సమయంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకు సంబంధించిన దోస్త్ కోడ్ 12038 అని పేర్కొన్నారు. కళాశాలలో బీఏ, కంప్యూటర్ అప్లికేషన్స్‌తో కూడిన బీకాం, వివిధ సైన్స్ విభాగాలతో బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అదనంగా ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి బీకాం ఫైనాన్స్ ప్రత్యేక కోర్సును కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

దోస్త్ రెండో దశలో సీట్లు పొందిన అభ్యర్థులు జూన్ 5లోపు ఆన్‌లైన్ స్వీయ ధృవీకరణ (సెల్ఫ్ రిపోర్టింగ్) పూర్తి చేయాలని సూచించారు. నిర్ణీత గడువులో ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో కేటాయించిన సీటు రద్దయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉన్నత ప్రమాణాల బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో కళాశాల సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం నుంచి నూతన కళాశాల భవనంలో తరగతులు నిర్వహించనున్నట్లు తెలియజేస్తూ, స్థానిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వర్షాకాల సన్నద్ధత నుంచి సైబర్ నేరాల నియంత్రణ వరకు..

## పోలీసులకు సీపీ తరుణ్ జోషి దిశానిర్దేశం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 3:- ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, సమర్థవంతమైన పోలీసింగ్ కోసం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ అన్ని స్థాయి పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదలు, నీటి నిల్వలకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టులు, నకిలీ పెట్టుబడి పథకాలు, సోషల్ మీడియా నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి వేగవంతంగా దర్యాప్తు చేయాలని తెలిపారు. రోడ్డు భద్రతలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అసహజ మరణాల కేసులు, మోసం, ఆర్థిక నేరాలు, ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసులను చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా, శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేయాలని పేర్కొన్నారు. బాధితులకు అవసరమైన రక్షణ, సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు రద్దీ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్, బీట్ పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లు, ప్రధాన కూడళ్లు, ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా చూడాలని, వాటి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అలాగే పోలీసు వాహనాల్లో జీపీఎస్ వ్యవస్థలు సక్రమంగా పనిచేసేలా చూసి వాహనాల కదలికలను పర్యవేక్షించాలని తెలిపారు. భూవివాదాలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, ప్రజా ప్రదేశాల్లో సైబర్ నేరాలు, ట్రాఫిక్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ, సమాజ భాగస్వామ్య పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి చురుకుగా పనిచేయాలని కమిషనర్ డా. తరుణ్ జోషి స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
04 గురువారం జూన్ 2026

# ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ – 2026 దరఖాస్తులకు ఆహ్వానం

భారత ప్రభుత్వం ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మకమైన ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ – 2026 అవార్డులకు అర్హులైన పిల్లల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి సూర్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.బాలలలో అసాధారణ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులను అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సామాజిక సేవ, సాంస్కృతిక రంగం, విద్య, క్రీడలు, కళలు, సంగీతం, సాహిత్యం, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, నవకల్పనలు తదితర రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన భారతీయ బాలబాలికలు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుదారులు భారత పౌరులై ఉండి, 31 జూలై 2026 నాటికి 18 సంవత్సరాలు నిండని వారై ఉండాలని తెలిపారు. అర్హులైన బాలబాలికలు లేదా వారి తల్లిదండ్రులు/సంరక్షకులు లి ాఝుతీసం ౖాశీ్ఝుశ్ర్మీలి ష్ట్రజూ:// ఖఝుతీసం.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 31-07-2026 అని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు గుడ్లు ,బిస్కెట్లు పంపిణీ....

### 81 వ వార్డు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బొడ్డేడ శివ




పట్టణంలోని జీవీఎంసీ పరిధిలోగల ఎన్టీఆర్ స్టేడియం లో సమ్మర్ క్యాంపులో భాగంగా కోచ్ చదరం సూర్య అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు బాక్సింగ్ కోచింగ్ ఇవ్వబడుతుంది. సమ్మర్ క్యాంప్ కి కోచ్ ఆహ్వానం మేరకు వైఎస్ఆర్సిపి 81 వ వార్డ్ ఇంచార్జ్,రాష్ట్ర గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కిక్ బాక్సింగ్ కోచింగ్ లో పాల్గొన్న పిల్లలకు జీవీఎంసీ ప్రొవైడ్ చేసిన గుడ్లు, చిక్కీలు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొడ్డెడ శివ మాట్లాడుతూ కోచ్ చదరం సూరప్పారావు గత 37 సంవత్సరాలుగా కిక్ బాక్సింగ్ లో కోచ్ గా సేవలు అందిస్తున్నారు.అలాగే ప్రతి ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తూ స్టూడెంట్స్ కి మంచి ట్రైనింగ్ ఇస్తూ కరాటే కిక్ బాక్సింగ్ లో ఎన్నో మెడల్స్ వచ్చేలా ట్రైనింగ్ ఇస్తున్నారని సమ్మర్ క్యాంప్ ని స్టూడెంట్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నడిశెట్టి మధు. వైఎస్ఆర్సిపి నాయకులు కాండ్రేకుల జగదీష్ మరియు స్టూడెంట్స్ యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన గంగారావు



హైదరాబాద్ లో జరిగిన బిసి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, అనకాపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎం గంగారావు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ని సోమవారం వారి కార్యాలయంలో మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలపై ఆయనకు వినపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య, గంగారావు యొక్క ఫిర్యాదులు ఆయనలో ఉండే సామాజిక సేవలు గుర్తించి ఉత్తరాంధ్ర బిసి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. గంగారంకు బిసి ఉత్తరాంధ్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమితులందుకు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు అందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రతిభ విద్యాలయంలో ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ క్యాంప్ ప్రారంభం



సబ్బవరం మండలకేంద్రం లో ప్రతిభ విద్యాలయం లో ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ ప్రత్యేక శిక్షణా శిబిరం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరం పది రోజుల పాటు కొనసాగనుందని ప్రతిభ విద్యాలయం డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్ తేజ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత వాయుసేనకు సంబంధించిన ప్రాథమిక శిక్షణలో భాగంగా ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించ డమే లక్ష్యంగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతిభ విద్యాలయంలో ఉన్న విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు,శిక్షణా సదుపాయాలను గుర్తించి ఈ క్యాంప్ నిర్వహణకు ఎంపిక చెయ్యడం జరిగిందన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన సుమారు ఆరు వేల మంది విద్యార్థులు ఈ శిబిరంలో వివిధ దశల్లో శిక్షణ పొందుతారన్నారు. అలాగే తమ విద్యాలయానికి చెందిన 9, 10వ తరగతి విద్యార్థులకు కూడా ఈ శిక్షణలో భాగస్వామ్యం కల్పించాలని సంభందిత అధికారులను కోరడం జరిగిందన్నారు. హైస్కూల్ స్థాయి నుంచి ఇంజినీరింగ్ స్థాయి వరకు చదువుతున్న విద్యార్థులకు వాయుసేన రంగంపై అవగాహన కల్పించే అరుదైన అవకాశం ఇది అని అన్నారు.కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖల నిబంధనలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడంలో ప్రతిభ విద్యాలయం ముందుండటంతో ఈ అవకాశం తమకు దక్కడం గర్వకారణమని శరత్ తేజ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాలయ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ పాల్గొన్నారు.

# వసతి గృహం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం






అనకాపల్లి జిల్లాలో మొత్తం 48 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు నిర్వహించబడుతున్నాయని, ఈ వసతి గృహాల్లో విద్యార్థులకు ఉచిత భోజనం, పాఠ్యపుస్తకాలు, వసతి, ఆరోగ్య పరిరక్షణతో పాటు నాణ్యమైన విద్య అందించబడుతోందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ విజయాలను దృష్టిలో ఉంచుకుని మరింత మంది విద్యార్థులు వసతి గృహాల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.
వసతి గృహాల్లో ఉచిత వసతి, పోషకాహార భోజనం, ఉచిత ఆరోగ్య పరీక్షలు, మౌలిక సదుపాయాలు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులలో అవగాహన

## జూన్ 5న అన్ని పాఠశాలల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్





భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.46 పాఠశాలల్లో గుంతలు తవ్వి మొక్కలు నాటాలని అందులో 43 పాఠశాలలు రూరల్ మండలాల్లోనూ మూడు పాఠశాలలు అర్బన్ మండలంలోనూ ఉన్నాయన్నారు. ఎన్ ఆర్ వి జి ఎస్ సహాయముతో మొత్తము గుంతలు తవ్వాలని 46 స్కూల్ ప్రిన్సిపల్ మరియు పిల్లలు పాల్గొని మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సోషల్ వెల్ఫేర్, బిసీ వెల్ఫేర్, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్ తో కలిపి 46 రకాల స్కూల్లో ఈ కార్యక్రమం ప్రారంభించాలని, ఎన్ జి హెచ్ ఎస్ ప్రోగ్రాం లో ఒక్కొక్క ఎన్జీవో హృదయపూర్వకముగా పనిచేయాలని పేర్కొన్నారు. అన్ని స్కూల్లోనూ, మరియు హాస్టల్లోనూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. విద్యార్థులు ఒక్కో మొక్కను దత్తత తీసుకుని సంరక్షించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలు, ఖాళీ స్థలాలు, ఆట స్థలాల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మలాదేవి, బిసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. రామనాథం మరియు బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## గొంతిన శ్రీనివాసరావును ఘనంగా సత్కరించిన మండల టిడిపి నాయకులు...








అనకాపల్లి నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ పీలా గోవిందాసత్యనారాయణ ఆదేశాలు మేరకు గత నెలలో మహానాడు మే 27,28 తేదీలలో కసింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కసింకోట మండల క్లస్టర్ -2 లో హైబ్రిడ్ మహానాడు పసుపు పండగను నిజమైన తెలుగుదేశం పండగల ఘనంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు గొంతిన శ్రీనివాసరావు ను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి బుద్ధుని విగ్రహం ఇచ్చి అభినందనలు తెలియజేశారు . శ్రీనివాసరావు మాట్లాడుతూ మహానాడు గొప్ప విజయవంతం అవటానికి మీ అందరి సహాయ సహకారలే కారణం అని అందుకు మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నని తెలియజేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి. కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ మజ్జి కుమార్ ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ ఎంపీటీసీ షేక్ దర్గా మండల తెలుగు రైతు అధ్యక్షులు కర్రి దుర్గ నాయుడు మండల బి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకు నాయుడు పాల సంఘం అధ్యక్షులు పప్పుల అప్పారావు నీటి సంఘం లు చైర్మన్ ఉప్పులూరి అప్పలనాయుడు ఇందల రమణ బల్ల అప్పలకొండ ఎస్సీ సెల్ తెరపల్లి శీను. గ్రామపంచాయతీ అధ్యక్షులు మజ్జి ప్రసాద్ బూత్ ఇన్చార్జ్ కొటార్ సంతోష్ కుమార్ మోటూరు ఉపేంద్ర బుదిరెడ్డి మోహన్ జగత మల్నాయుడు బోజా తాతాజీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పిడుగు పడి 12 మేకల మృతి





మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన దేవర సిహాచలం 7 మేకలు, ముప్వల పెంటారావు 2 మేకలు, ముప్వల పద్మ 1మేక, దేవర రామనాయుడు 1 మేక, 11మేకలు పిడుగుపాటు గురై మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా చైర్మన్ గంటా శ్రీరామ్, జిల్లా డైరెక్టర్ పల్లా సత్యారావులు సందర్శించి పరిశీలన చేయడం జరిగింది. ఈసందర్భంగా గంటా శ్రీరామ్ మాట్లాడుతూ మొత్తం 2,00, 000 రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం మేకల పెంపకం దారులను ఆదుకుని పరిహారం ఇవ్వాలని కోరారు. ఇందులో చాలా మేకలు సూడితో ఉన్నాయని, అనబానికి వచ్చే సందర్భంలో ఈటువంటి సంఘటనకు పెంకందారులకు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆదుకోవలసిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. స్థనిక పశు వైద్యాధికారి డాక్టరు రామారావు, డాక్టర్ శివకుమార్, పశు వైద్య సిబ్బంది ఎహెచ్ఎ ప్రతిమ, మహేందర, జనశేన పార్టీ నాయకులు సర్వశుద్ది శ్రీనువాసరావు, గ్రామ పెద్దలు బోయిన ఈశ్వరరావు, సర్వసుద్ది పెదకన్నంనాయుడు, యలమంచిలి శ్రీను వాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
# హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

04 గురువారం జూన్ 2026

## రానున్న 4 రోజుల్లో తగ్గనున్న ఉష్ణోగ్రతలు!

తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది.ఎండ తీవ్రతతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ రాబోయే మూడు, నాలుగు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. నైరుతి రుతుపవనాల (ాశీబ్ష్షవర్ వీశీఅంశీశీఅ) రాకతో పాటు వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగా తగ్గనున్నట్లు ప్రకటించింది.

ఆగ్నేయ అరబిక్ మహాసముద్రం, లక్షద్వీప్ దీవులు, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలతో పాటు బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాల్లోకి నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. జూన్ 4వ తేదీ లోగా ఈ రుతుపవనాలు మరింత ముందుకు ప్రవేశించడానికి పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని వాతావరణశాఖ స్పష్టం చేసింది.మరోవైపు, తూర్పు మధ్యప్రదేశ్ మరియు దానికి సమీపంలోని ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో ఉపరితల చక్రవాక ఆవర్తనం (జఎఎశ్రీశీఅఅఎ



జఅతీఎబశ్రీఫ్అశీఅ) కేంద్రీకృతమై ఉంది. ఇది సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. దీని ప్రభావంతో పాటు.. ఛత్తీస్‌గఢ్ నుండి విదర్భ, తెలంగాణ, రాయలసీమ మీదుగా ఈశాన్య తమిళనాడు వరకు ఉపరితల ద్రోణి (Trough) కొనసాగుతోంది.ఈరోజు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రేపు తెలంగాణలోని పలు జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడవచ్చు. ఎల్లుండి రాష్ట్రంలోని చాలా జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉంది.ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.గడిచిన కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఎండలతో సతమతమవుతున్న జనాలకు ఉపశమనం లభించనుంది. రానున్న నాలుగు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు (మీఖ×అఎబఎ ుఎఎజూవతీఫ్బతీవం) క్రమంగా 2 నుండి 4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వం లోనే పేదల సొంతింటి కల సహకారం

### - పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ద్వేయం..
### - ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.
### - రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,

ప్రజా ప్రభుత్వం లోనే పేదల సొంతింటి కల సహకారం అయ్యిందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,అన్నారు. మంగళవారం
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని జి డబ్ల్యూ ఎం సి పరిధిలోని 32,21వ డివిజన్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై ఇండ్లు ప్రారంభించారు. ా== తోట లబ్ధిదారులైన గడ్డల స్రవంతి మరియు ఎల్బీనగర్ లో కిన్నెర సుశీల కొమురయ్య కుటుంబ సభ్యులకు మంత్రి కొండా సురేఖ నూతన వస్త్రాలు అందజేసి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ద్వేయం” అని పేర్కొన్నారు..గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తాం అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు..
ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే



ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

### - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,

హనుమకొండలోని కాలేజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు, 2దీఎఖ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోనియాగాంధీ చిత్ర పటానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం చేశారు.అనంతరం న్యూ శాయంపేటలో 32 కోట్ల 24 లక్షలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.గతంలో ఇల్లు కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసిన కుటుంబాలకు నేడు గౌరవప్రదమైన జీవనం అందించేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై భరోసా కల్పించే సాధనమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వాగతించాల్సిన సమయంలో విమర్శలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కంటే రాజకీయ లబ్ధిపైనే వారి దృష్టి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాటలతో కాదు, చేతలతో పాలన అందిస్తూ పేదల




జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని స్పష్టం చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు విశేష ఆదరణ చూపుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,పార్టీ ప్రముఖులతో కలిసి రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న: ఎంపీ రవిచంద్ర

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యాన ఘనంగా వేడుకలు జరిగాయి.పార్టీ కేంద్ర కార్యాలయం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేటీఆర్ తెలంగాణ తల్లికి పుష్పాంజలి ఘటించి, జాతీయ జెండా ఎగురవేశారు.ఆ తర్వాత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ రెండు పాటలను ఆవిష్కరించారు, నలుగురు మహిళలు జానపద గీతాలను ఆలపించారు, కేటీఆర్, మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, పొన్నాల లక్ష్మయ్య,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్,అయాచితం శ్రీధర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్,కోతి కిశోర్ గౌడ్, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా “జై తెలంగాణ జైజై తెలంగాణ“,“జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్“,“వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి“,“జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు“అంటూ గులాబీ శ్రేణులు



పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. - ముందుగా కే.టీ రామారావు కి శుభాకాంక్షలు తెలిపిన: ఎంపీ రవిచంద్ర, - తెలంగాణ భవన్ లో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కి ముందుగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### - మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,



సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అనేకమంది ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేని వన్నారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్ చిందం రవి ఎండి హైదర్ నిమ్మల రమేష్ రవిపాల్ లడే రాజ్ కుమార్ మామిడిపల్లి సాంబయ్య వరదరాజు మార్కండేయ రఫీ ప్రపంచ రెడ్డి కటయ్య వీరన్న సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...



భూపాల్ పల్లి జిల్లా ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు కే.సాంబ శివ రావు జెండాను ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సర్పంచ్ సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన అమరవీర్ల త్యాగాలు ఎనలేనివి అని రాబోయే రోజుల్లో మన రాష్ట్రం విద్యా రంగంలో మరింతగా అభివృద్ధి సాధించాలని అన్నారు హెచ్ ఎం సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రని వివరించారు .జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ అందరూ నినాదాలు చేశారు. ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం గీత రెడ్డి ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ ఏ అనిల్ నాయక్ సక్కరం నాయక్ కామిడి సతీశ్ రెడ్డి సుంకు చంద్ర కల ,పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి, పీ ఈ టీ ,వెంకటిష్,ఆర్ట్ టీచర్ వెంకటేష్ సి ఆర్ పి బాబు రెడ్డి నాగరాజు సదయ్య రాజయ్య విద్యార్థులు
గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవంవేడుకలు



హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో ఇ.వి. శ్రీనివాస్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి వేషధారణలో విద్యార్థులు ప్రదర్శన ఇవ్వగా, దేశభక్తి గీతాలు మరియు తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన విద్యా, వైద్య మరియు పునరావాస సదుపాయాల కల్పన కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం మరియు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి పిల్లలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. అనంతరం మల్లికంబా నిర్వాహకులు ఇ. వి. శ్రీనివాస్ రావు ను సన్మానించారు ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు ప్రొఫెసర్ పద్మ, సదానంద రావు, కొడం కళ్యాణ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గుంటి స్వప్న, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నేహాల్, బొల్లం శివ, సంస్థ సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల హామీలు నెరవేర్చాలి

### - టి యు జేఏసీ రాష్ట్ర మహిళా చైర్మన్ తమ్మల శోభరాణి,




కాంగ్రెస్ పార్టీ మ్యానిపేస్టోలా పెట్టిన విధంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర మహిళ చైర్మన్ తమ్మల శోభరాణి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవన్ని పురస్కరించుకొని బాలసముద్రంలోని జయశంకర్ పార్కులొ ఆయన విగ్రహానికి శోభారాణి పూలమాలవేసి బతుకమ్మలు, డప్పు చప్పులతో అమరవీరుల స్థూపశీ వరకు ర్యాలిగా వెళ్లి అమరులకు నివాళులు అర్పించారు. శోభరాణి మాట్లాడుతూ ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం,నెలకు రూ 25 వేల పెన్షన్ ఇవ్వాలని,1000 ఎకరాల్లో అమరుల స్మృతి వనం, రూ 25 లక్షల ప్రమాద బీమా,కోటి రూపాయాల సబ్సిడీతొ ఋణం మంజూరు చేయాలని,ప్రతి జిల్లాలో అమరుల భవనాలు నిర్మించి ఆ జిల్లా కమిటీలకు అందచేయాలని,భార్య, భర్తలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గౌరవ సలహాదారుడు పి. సుశీల, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి అరుంధతి, రాష్ట్ర సెక్రెటరీ కే. సత్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మజా దేవి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమాదేవి, విజయ,రాధిక, ఇందిర,భావన, 100 మంది మహిళలు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# రణ్‌వీర్ సింగ్ వివాదం.. వెనక్కి తగ్గిన ఫిల్మ్ ఫెడరేషన్

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు, ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ)కు మధ్య నడుస్తున్న వివాదం కీలక మలుపు తిరిగింది. రణ్‌వీర్‌పై జారీ చేసిన సహాయ నిరాకరణ ఉత్తర్వులను ఉపసంహరించుకుంటున్నట్లు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ నేడు అధికారికంగా ప్రకటించింది. సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (సీఐఎన్‌టీఏఏ), ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఐఎంపీఏఏ) చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫెడరేషన్ అధ్యక్షుడు బీఎన్ తివారీ తెలిపారు. ఈ ప్రకటనకు ఒకరోజు ముందే రణ్‌వీర్ సింగ్.. ఫెడరేషన్‌కు లీగల్ నోటీసు పంపడం గమనార్హం.



ముంబైలో జరిగిన మీడియా సమావేశంలో ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్ అశోక్ పండిట్ మాట్లాడుతూ.. రణ్‌వీర్ పంపిన లీగల్ నోటీసు తమకు అందిందని, దానికి తమ న్యాయ బృందం సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. "ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనేందుకు రణ్‌వీర్‌ను చర్చలకు ఆహ్వానిస్తున్నాం. ఆయన స్టార్‌డమ్‌ను మేం గౌరవిస్తాం. ఎవరినీ నిషేధించే అధికారం మాకు లేదు. రణ్‌వీర్ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు.

వివాదం నేపథ్యమిదే!

ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కాల్సిన 'డాన్ 3' సినిమా నుంచి రణ్‌వీర్ సింగ్ చివరి నిమిషంలో తప్పుకోవడమే ఈ వివాదానికి అసలు కారణం. గత ఏడాది డిసెంబర్‌లో 'ధురంధర్' సినిమా విడుదలైన తర్వాత ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. దీంతో మే 25న ఎఫ్‌డబ్ల్యూఐసీఈ ఆయనపై సహాయ నిరాకరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చర్యను పలువురు సినీ ప్రముఖులు తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కూడా తీవ్రంగా స్పందించింది. నటీనటులు, టెక్నీషియన్లు చివరి నిమిషంలో ప్రాజెక్టుల నుంచి తప్పుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని, దీనివల్ల నిర్మాతలకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. 'డాన్ 3'తో ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్, 'దృశ్యం 3' నుంచి అక్షయ్ ఖన్నా వైదొలగడంతో పనోరమా స్టూడియోస్ నష్టపోయిన విషయాన్ని ప్రస్తావించింది. ఇలాంటి చర్యలు పరిశ్రమలో నమ్మకాన్ని, వృత్తి నైపుణ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. మరోవైపు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చర్యను సవాలు చేస్తూ ప్రముఖ నిర్మాత, ఐఎంపీఏఏ మాజీ అధ్యక్షుడు టీపీ అగర్వాల్ కోర్టును ఆశ్రయించారు. ఏ వ్యక్తిని లేదా సంస్థను బహిష్కరించే అధికారం ఏ ట్రేడ్ బాడీకి లేదని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై కూడా తమ న్యాయ బృందం స్పందిస్తుందని అశోక్ పండిట్ తెలిపారు. మొత్తంగా, సహాయ నిరాకరణ ఉత్తర్వులు వెనక్కి తీసుకున్నప్పటికీ, ఈ వివాదం చుట్టూ న్యాయపరమైన, పరిశ్రమపరమైన చర్చలు కొనసాగుతున్నాయి.


# వేట్రిమారన్ మాస్టర్ ప్లాన్.. ధనుష్, శింబును కలిపేస్తున్నాడా?




తమిళ సినీ పరిశ్రమలో ఎన్నో ఏళ్లుగా చర్చకు దారి తీస్తున్న ధనుష్ – శింబు ఈక్వేషన్ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు ఇద్దరూ యంగ్ స్టార్ హీరోలుగా ఇండస్ట్రీని శాసించిన ఈ నటులు పలు సందర్భాల్లో స్నేహపూర్వకంగా కనిపించినప్పటికీ, వారి మధ్య అంతా సవ్యంగానే ఉందా అనే సందేహాలు మాత్రం ఎప్పుడూ వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా సూపర్ స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో శింబు ప్రేమలో ఉన్నారనే వార్తలు గతంలో వచ్చిన తర్వాత, ఆమె ధనుష్‌ను పెళ్లి చేసుకోవడం ఈ ఇద్దరి మధ్య దూరానికి కారణమైందనే ప్రచారం చాలాకాలంగా కొనసాగుతోంది. అఫీషియల్ గా ఎప్పుడూ ఎవరూ దీనిపై స్పందించకపోయినా, కోలీవుడ్ వర్గాల్లో ఈ అంశం తరచూ చర్చకు వస్తూనే ఉంటుంది. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాతో మళ్లీ కలిపే ప్రయత్నం జరుగుతోందనే వార్తలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. టాలెంటెడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ప్రస్తుతం శింబు హీరోగా తెరకెక్కిస్తున్న అరసన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా తన కల్ట్ క్లాసిక్ వడ చెన్నై యూనివర్స్‌లోనే సాగుతుందని, కథాపరంగా ఆ ప్రపంచానికి అనుసంధానంగా ఉంటుందని కోలీవుడ్ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇదే నేపథ్యంలో వడ చెన్నైలో ప్రధాన పాత్ర పోషించిన ధనుష్‌ను సినిమాలో స్పెషల్ గెస్ట్ రోల్ కోసం సంప్రదించారనే వార్తలు బయటకు వచ్చాయి. కేవలం రెండు నిమిషాల నిడివి ఉన్న ఈ క్యామియో పాత్ర కథకు కీలకంగా ఉండబోతుందని ప్రచారం జరుగుతోంది. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో ఇంకా అఫీషియల్ ఇన్ఫర్మేషన్ లేకపోయినా, వేట్రిమారన్ కోసం ధనుష్ ఈ రోల్ చేయడానికి సిద్ధమవుతున్నారనే టాక్ కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ధనుష్, వేట్రిమారన్ కాంబినేషన్‌కు ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు ఉంది. పొల్లాధవన్, ఆడుకలం, అసురన్, వడ చెన్నై వంటి సినిమాలు వీరి కాంబినేషన్ కు అపారమైన క్రేజ్ తీసుకొచ్చాయి. అలాంటి డైరెక్టర్ అడిగితే, పర్సనల్ రీజన్స్ కు పక్కన పెట్టి ధనుష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే, ధనుష్, శింబు ఒకే సినిమాలో కనిపించడం అభిమానులకు పెద్ద సర్‌ప్రైజ్‌గా మారవచ్చు. ఇక ప్రస్తుతం తమిళ సినీ పరిశ్రమ పరిస్థితులు కూడా కొత్త ప్రయోగాలకు దారితీస్తున్నాయి. ఒకప్పుడు కమర్షియల్ ఫార్ములాతో వరుస సక్సెస్‌లు సాధించిన పలువురు స్టార్ హీరోలు ఇప్పుడు ఆశించిన ఫలితాలు అందుకోలేకపోతున్నారు. మరోవైపు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా ప్రతిసారీ ప్రేక్షకుల ఆదరణ పొందడం లేదు. దీంతో డైరెక్టర్లు, హీరోలు కొత్త కాంబినేషన్లు, విభిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అరసన్ వంటి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. అయితే ఈ మొత్తం డిస్కషన్ కు ఫుల్‌స్టాప్ పడాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ధనుష్ నిజంగానే శింబు సినిమాలో క్యామియో చేస్తారా? లేక ఇది కేవలం ప్రచారమేనా? అన్న ప్రశ్నలకు సమాధానం దొరికే వరకు కోలీవుడ్‌లో ఈ వార్త హాట్ టాపిక్‌గా కొనసాగడం మాత్రం ఖాయంగా కనిపిస్తోంది.

# రుక్మిణీ వసంత్ ఎత్నిక్ స్టైల్‌తో సోషల్ మీడియా షేక్..స్టన్నింగ్ లుక్స్!


కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ తన క్యూట్ లుక్స్, యాక్టింగ్‌తో కుర్రకారు మనసు దోచుకుంటోంది. 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ భామ, కేవలం సినిమాలతోనే కాదు.. తన లేటెస్ట్ ఫ్యాషన్ స్టైల్‌తోనూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా ఆమె ట్రెడిషనల్ అండ్ మోడ్రన్ ఎథ్నిక్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసిపోయిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో ఆమె రాయల్ లుక్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.ఆ విశేషాలు చూద్దాం.. చీరకట్టులో మెరిసిన కాంచనమాల: ఇటీవల జరిగిన ఓ అవార్డ్స్ ఫంక్షన్‌లో రుక్మిణీ షాంపేన్-గోల్డ్ కలర్ నెట్ శారీలో తళుక్కుమంది. ఆ చీరపై చేసిన సీక్విన్స్, ముత్యాల వర్క్ అందరినీ ఆకట్టుకుంది. ఇక దానికి మ్యాచింగ్ బ్లౌజ్, సింపుల్ ఇయర్ రింగ్స్ పెట్టుకుని, జుట్టును చక్కగా వెనక్కి ముడివేసి దేవకన్యలా మెరిసిపోయింది. ఇక ఈ ట్రెడిషనల్ లుక్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. స్ట్రాప్‌లెస్ లెహంగాలో దేవకన్యలా: మరో లేటెస్ట్ ఫొటోషూట్‌లో రుక్మిణి వసంత్ హెవీ ఎంబ్రాయిడరీ ఉన్న స్ట్రాప్‌లెస్ లెహంగాలో అదరగొట్టింది. మెడలో సింపుల్ డైమండ్ నెక్లెస్, చేతులకు మెరిసే నెట్ స్లీవ్స్‌తో ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్ల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇక ఆమె ముఖంలోని ఆ చిరునవ్వు, కాన్ఫిడెన్స్ ఈ ఫొటోషూట్‌కే హైలైట్‌గా నిలిచాయి. 'బీర్బల్' టు 'కాంతార'.. క్రేజీ జర్నీ: 2019లో 'బీర్బల్' సినిమాతో కెరీర్ స్టార్ట్ చేసిన రుక్మిణి, 2023లో వచ్చిన 'సప్త సాగరదాచే ఎల్లో'తో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక ఆ సినిమాలో నటనకు గాను ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు కూడా అందుకుంది. ఇక 'కాంతార: చాప్టర్ 1' సినిమాలో ప్రిన్సెస్ కనకవతిగా పవర్‌ఫుల్ రోల్ ప్లే చేసి సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. పాన్ ఇండియా రేంజ్‌లో బిజీ బిజీ:తెలుగులో నిఖిల్ సరసన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ, తమిళ్‌లో విజయ్ సేతుపతితో 'ఏస్', శివకార్తికేయన్‌తో 'మద్రాసి' సినిమాలు చేసింది. ప్రెజెంట్ కన్నడ సూపర్ స్టార్ యష్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్' లో కూడా నటిస్తూ బిజీగా గడుపుతోంది. గ్లామర్ షోకి దూరంగా ఉంటూనే, కేవలం తన క్లాసిక్ ఎథ్నిక్ లుక్స్‌తోనే రుక్మిణి వసంత్ సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేస్తోంది. ఇక టాలెంట్‌తో పాటు అదిరిపోయే ఫ్యాషన్ సెన్స్ ఉన్న ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో పాన్ ఇండియా లెవల్లో మరిన్ని వండర్స్ క్రియేట్ చేయడం ఖాయమని ఫ్యాన్స్ నమ్ముతున్నారు.





# ఇకపై ప్రేక్షకులను మోసం చేయలేం..

## వాళ్లు చాలా అప్‌డేట్ అయ్యారు: పూజా హెగ్డే



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే థియేట్రికల్ సినిమా ప్రస్తుత పరిస్థితిపై చేసిన కొన్ని ముక్కుసూటి వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పూజ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ప్రేక్షకులు ఎంతగానో అప్‌డేట్ అయ్యారని, సినిమా ఎంపికలో ఎంతో నిశితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. థియేటర్లలో సినిమా చూసేటప్పుడు అది నిజంగా ఎంటర్‌టైన్ చేస్తుందా లేదా అనేది మొదటి కొన్ని నిమిషాల్లోనే ప్రేక్షకులు జడ్జ్ చేయగలరని ఆమె అభిప్రాయపడ్డారు. "ఇకపై మనం నకిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకులను మోసం చేయలేం. థియేటర్లలో ఏ సినిమా చూడాలో ఎంచుకునే విషయంలో వారు చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. ఒక సినిమా వారి హృదయానికి కనెక్ట్ అవుతుందా? లేదా? అనేది ప్రేక్షకులు చాలా త్వరగా గ్రహిస్తున్నారు" అని పూజా హెగ్డే స్పష్టం చేశారు. కమర్షియల్ సినిమాల్లో నటించేటప్పుడు గ్లామర్, ఎమోషన్, కామెడీ, డ్యాన్స్, నటన.. ఇలా అన్నింటినీ ఒకేసారి పర్ఫెక్ట్‌గా డెలివరీ చేయడం నటీనటులకు ఒక పెద్ద సవాల్ అని ఆమె పేర్కొన్నారు. దీనికి తోడు ఓటీటీ, రీల్స్ వంటి షార్ట్-ఫార్మ్ కంటెంట్ నుండి వస్తున్న గట్టి పోటీ కారణంగా థియేట్రికల్ రిలీజ్ అనేది మేకర్స్‌కు ఒక నిజమైన పరీక్షగా మారిందని ఆమె విశ్లేషించారు. అయితే ఈ సవాళ్లు ఎన్ని ఉన్నప్పటికీ, బిగ్ స్క్రీన్ ఎక్స్‌పీరియన్స్‌పై పూజ పూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. థియేటర్లలో అందరితో కలిసి నవ్వుతూ, చప్పట్లు కొడుతూ, డ్యాన్స్ చేస్తూ సినిమా చూడటంలో ఉండే ఆనందమే వేరని.. ఆ సామూహిక అనుభూతిని ఓటీటీలో ఒంటరిగా చూస్తూ ఎప్పటికీ పొందలేమని ఆమె చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ పరిశ్రమల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న పూజా హెగ్డే.. త్వరలోనే 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్ లకు రామ్ చరణ్ కృతజ్ఞతలు



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం 'పెద్ది' రేపు ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతించిన సంగతి తెలిసిందే. ఈ ఇరు రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు రాంచరణ్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు: "తెలుగు సినిమా పరిశ్రమకు నిరంతరం మద్దతు, ప్రోత్సాహం అందిస్తున్న గౌరవనీయులైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని రామ్ చరణ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు: "తెలుగు చిత్ర పరిశ్రమ అభ్యున్నతికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని చరణ్ రాసుకొచ్చారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ నటించింది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించారు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# బుచ్చి ఐదేళ్ల నిరీక్షణ వెనుక ఉన్న కథ ఇదే!



ఒక డైరెక్టర్ కెరీర్‌లో మొదటి సినిమా బ్లాక్‌బస్టర్ కావడం ఎంత గొప్ప విషయమో, ఆ సక్సెస్ ను కంటిన్యూ చేస్తూ రెండో సినిమాతో ఆడియన్స్ ముందుకు రావడం అంతకంటే పెద్ద సవాల్. చాలా మంది డైరెక్టర్లు మొదటి సక్సెస్ తర్వాత వెంటనే మరో ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కిస్తారు. కానీ డైరెక్టర్ బుచ్చిబాబు సానా మాత్రం పూర్తిగా భిన్నమైన మార్గంలో వెళ్లాల్సి వచ్చింది. ఉప్పెన లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత ఆయన్నుంచి సినిమా రావడానికి ఐదేళ్లు పట్టింది. చాలా గ్యాప్ తర్వాత బుచ్చిబాబు ఇప్పుడు పెద్దితో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ ఆలస్యంపై ఇప్పటివరకు అనేక ఊహాగానాలు వినిపించినా, తాజాగా బుచ్చిబాబు వెల్లడించిన విషయాలు ఈ జర్నీ వెనుక ఉన్న పట్టుదల, నమ్మకం, ఎమోషన్స్ ను బయటపెట్టాయి. ఈ ఐదేళ్లు కేవలం సినిమా రూపొందడానికి పట్టిన టైమ్ కాదని, తాను కోరుకున్న హీరోతో సినిమా చేయాలనే సంకల్పం నెరవేరడానికి పట్టిన కాలమని బుచ్చిబాబు చెప్తున్నారు. ఉప్పెన రిలీజై భారీ హిట్టైన తర్వాత కూడా ఆయన వెంటనే తదుపరి సినిమా ప్రారంభించలేదు. బుచ్చిబాబు గురువు సుకుమార్ సహాయంతో హీరో రామ్ చరణ్ వద్దకు వెళ్లే అవకాశం వచ్చినప్పటికీ, ఆ దశకు చేరుకోవడానికే రెండున్నరేళ్ల టైమ్ పట్టిందని బుచ్చి అసలు విషయాన్ని బయటపెట్టారు. చరణ్‌కు కథ చెప్పడానికి వెళ్లే ముందు దత్తాత్రేయ స్వామిని ప్రార్థిస్తూ, "ఈ కథలో ఒక్క మార్పు కూడా చెప్పకుండా ఓకే చేయాలి" అని మొక్కుకున్నానని, ఆశ్చర్యకరంగా కోరుకున్నట్లుగానే చరణ్ కథ విన్న వెంటనే ఎలాంటి మార్పులు సూచించకుండా అంగీకరించారని తెలిపారు. ఈ పరిణామం ఒక విషయం స్పష్టంగా చెబుతోంది. నేటి స్టార్ హీరోల సినిమాల్లో కథలు అనేక దశల్లో మార్పులకు గురవడం సాధారణం. కానీ ఒక డైరెక్టర్ చెప్పిన కథను యథాతథంగా నమ్మి ముందుకు వెళ్లడం అరుదైన విషయం. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో ఉన్న స్టార్ హీరో నుంచి అలాంటి విశ్వాసం రావడం బుచ్చిబాబు లాంటి డైరెక్టర్ కు పెద్ద గుర్తింపుగా భావించవచ్చు. అందుకే ఈ సినిమా చేసినందుకు తాను చరణ్‌కు ఎప్పటికీ ఋణపడి ఉంటానని బుచ్చిబాబు చెప్పడం వెనుక కేవలం మర్యాద మాత్రమే కాదు, తనపై ఉంచిన నమ్మకానికి వ్యక్తీకరణ కూడా ఉంది. కథను నమ్మిన హీరో, ఆ నమ్మకాన్ని నిలబెట్టాలనే డైరెక్టర్ బాధ్యత కలిసి పెద్ది సినిమాని ఒక ప్రత్యేక ప్రాజెక్ట్‌గా మలిచాయి. సాధారణంగా ఐదేళ్ల గ్యాప్‌ను ఇండస్ట్రీలో నెగెటివ్‌గా చూస్తారు. కానీ బుచ్చిబాబు జర్నీని పరిశీలిస్తే, అది ఆలస్యం కంటే ఒక సృజనాత్మక నిరీక్షణగా కనిపిస్తోంది. సరైన కథ, సరైన హీరో, సరైన సమయం కోసం ఎదురుచూసిన ఆయన ఇప్పుడు పెద్దితో ప్రేక్షకుల తీర్పు కోసం సిద్ధమయ్యారు. ఉప్పెన తర్వాత వచ్చిన ఈ లాంగ్ గ్యాప్ సక్సెస్ గా మారితే, అది కేవలం మరో హిట్‌గా కాకుండా ఓ డైరెక్టర్ నమ్మకం, ఓ హీరో విశ్వాసం కలిసి సాధించిన విజయంగా నిలిచిపోవడం ఖాయం.